# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

## టెండర్ ప్రకటన

**M1/797(1)/2025-DPTO/KRI/MTM**

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం
కృష్ణాజిల్లా మచిలీపట్నం తేదీ: 17.04.2025

విషయం:- ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., కృష్ణాజిల్లా నందుగల బస్సు స్టేషన్లలో మరియు బస్ డిపోలలో దిగువ పనుల కొరకు మ్యాన్ పవర్ సప్లై చేయుటకు గాను టెండరు లలో పాల్గొనటానికి అనుభవం మరియు ఆసక్తి గల మ్యాన్ పవర్ ఏజెన్సీల నుండి నిర్ణీత ఫారంలో సీల్డ్ టెండర్స్ కోరబడు చున్నవి.

| క్రమ సంఖ్య | డిపో/బస్ స్టేషన్ పేరు | పని స్వభావం | నియమించాల్సిన పని వాళ్ళ సంఖ్య | కాంట్రాక్టు కాలపరిమితి | ధరావత్తు సొమ్ము (రూ) | కాంట్రాక్టు కనీస విలువ 7% లాభంతో | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | పిఎఫ్ కోడ ఉన్నచో (రూ) | పిఎఫ్ కోడ లేనిచో (రూ) |
| 1 | మచిలీపట్నం | కోచ్ బిల్డర్ | స్కిల్డ్ 1 | 1+2 | 25000 | 107280 | 107430 |
| | | **MECHANIC:** డిపో గ్యారేజ్ నందు మెకానికులుగా పనిచేయుటకు ఐటిఐ విద్యార్హత కలిగిన వ్యక్తులను నియమించుట | స్కిల్డ్ 3 | | | | |
| | | **TYRE MECHANIC:** | స్కిల్డ్ 1 | | | | |
| 2 | ఉయ్యూరు | కోచ్ బిల్డర్ | స్కిల్డ్ 1 | 1+2 | 15000 | 64368 | 64458 |
| | | వెల్డరు | స్కిల్డ్ 1 | | | | |
| | | పెయింటర్ | స్కిల్డ్ 1 | | | | |
| 3 | గన్నవరం | **MECHANIC:** డిపో గ్యారేజ్ నందు మెకానికులుగా పనిచేయుటకు ఐటిఐ విద్యార్హత కలిగిన వ్యక్తులను నియమించుట | స్కిల్డ్ 5 | 1+2 | 25000 | 107280 | 107430 |
| 4 | మచిలీపట్నం | **ASSISTANT MECHANIC:** డిపో గ్యారేజ్ నందు అసిస్టెంట్ మెకానికులకు సహాయకులుగా పనిచేయుటకు ఐటిఐ విద్యార్హత కలిగిన వ్యక్తులను నియమించుట | సెమీ స్కిల్డ్ 3 | 1+2 | 15000 | 53322 | 53409 |
| 5 | ఉయ్యూరు E.1 | **BUS STATION ENQUIRY**: 1)బస్ స్టేషన్ నందు కంట్రోల్ చార్ట్ , అనౌన్స్మెంట్ మరియు డాక్ డిస్పాచింగ్ నిర్వహించుట 2) మాన్యువల్ టెలిఫోన్ విచారణ, అనౌన్స్మెంట్, రిజర్వేషన్ పరిస్థితి వివరించుట 3) ట్రాఫిక్ సంబంధిత రిపోర్టు రూపొందించుట మొదలైన పనులు చేయవలెను | అన్ స్కిల్డ్ -1 | 2+1 | 5000 | 15045 | 15070 |
| 6 | గన్నవరం | **GARAGE YARD SWEEPING :** గ్యారేజి నందు స్వీపింగ్, క్లీనింగ్ శానిటరీ నిర్వహణ డ్రైనేజీ క్లీనింగ్ మరియు మొక్కలకు నీరు పోయుట త్రాగునీరు ఏర్పాటు చేయుట మొదలగు పనులకు మనుషులను ఉపయోగించి శుభ్రం చేయవలెను | అన్ స్కిల్డ్ 04 | 2+1 | 20000 | 60180 | 60280 |
| 7 | మచిలీపట్నం | **GARAGE YARD SWEEPING :** గ్యారేజి నందు స్వీపింగ్, క్లీనింగ్ శానిటరీ నిర్వహణ డ్రైనేజీ క్లీనింగ్ మరియు మొక్కలకు నీరు పోయుట త్రాగునీరు ఏర్పాటు చేయుట మొదలగు పనులకు మనుషులను ఉపయోగించి శుభ్రం చేయవలెను | అన్ స్కిల్డ్ 04 | 2+1 | 20000 | 60180 | 60280 |
| 8 | మచిలీపట్నం | **MWP SWEEPING :** బస్సులను SWEEPING, WASHING, MOPPING & PARKING OF VEHICLES | స్కిల్డ్ 2<br>అన్ స్కిల్డ్ 14<br>సెమీ స్కిల్డ్ 1<br>TOTAL | 3+2 | 85000 | 271316 | 271755 |

| క్రమ సంఖ్య | డిపో/బస్ స్టేషన్ పేరు | పని స్వభావం | నియమించాల్సిన పని వాళ్ళ సంఖ్య | కాంట్రాక్టు కాలపరిమితి | ధరావత్తు సొమ్ము (రూ) | కాంట్రాక్టు కనీస విలువ 7% లాభంతో | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | పిఎఫ్ కోడ్ ఉన్నచో (రూ) | పిఎఫ్ కోడ్ లేనిచో (రూ) |
| 9 | మచిలీపట్నం | **INDRA BUS ATTENDERS**: ఇంద్ర బస్సుల నందు ప్రతిరోజు బాయ్స్ ను నియమించి వారి ద్వారా ఈ క్రింది పనులు నిర్వహించవలెను బస్సులో A) ఆడియో వీడియోను ఆపరేట్ చేయాలి B) ఏపిఎస్ఆర్టీసీ వారు సప్లై చేసిన ఐటమ్స్ ను మినరల్ వాటర్ బాటిల్స్ దుప్పట్లు మొదలగునవి ఉచితముగా బస్సు ప్యాసింజర్లకు సప్లై చేసి అకౌంట్ నిర్వహించవలెను. C)బస్సు ప్రయాణికుల కోరిక మేరకు వారి లగేజీ బస్సు యందు ఉంచుట భద్రపరుచుట మరియు బస్సు నుండి దించుట, ప్యాసింజర్ల లగేజీ గుర్తించుటకు గుర్తింపు నెంబరు గల కార్డులు ఉపయోగించవలెను.D) శుభ్రపరిచినదుప్పట్లు తిరిగి తీసుకునే పద్ధతి మీద ప్రయాణికులకు సప్లై చేయవలెను తిరిగి డిపోలో అకౌంట్ తో అప్పగించవలెను E) వారమునకు ఒకసారి ఆర్టీసీ వారు సప్లై చేసిన ఉతికిన కర్టెన్స్ బస్సులో అమర్చ వలెను.<br>2) బస్సు తిరిగి ప్రయాణంలో టెర్మినల్ నందు బయలు దేరే ముందు బస్సు సీట్లు దుమ్ము దులుపుట బయట బాడీ అద్దములు మరియు లోపల ఫ్లోరింగ్, అద్దములు ముందు.గా తడి గుడ్డతో తుడిచి తర్వాత పొడి గుడ్డతో తుడవ వలెను, AIR FRESHNER, దోమలు బొద్దింకలు నివారణకు స్ప్రేమందును వాడవలెను. ఇవన్నీ ఈ బస్సుతోపాటు వెళ్లి బాయ్ చేయవలెను | అన్ స్కిల్డ్ 7 | 2+1 | 35000 | 105315 | 105490 |
| 10 | మచిలీపట్నం | **RETAILOIL OUTLET BANTUMILLI**<br>HPCL సంస్థచే నిర్వహించబడు ఆయిల్ బంకులో 3 SHIFTS లలో వాహనములకు ఆయిల్ నింపుట రికార్డుల నిర్వహణ మరియు బంకు ఆవరణ ప్రతిరోజు వచ్చి శుభ్రపరచుట | అన్ స్కిల్డ్ 4 స్కిల్డ్ 1 | 2+1 | 25000 | 81636 | 81766 |
| 11 | అవనిగడ్డ | **CHALLAPALLI SWEEPING & CLEANING :**<br>బస్ స్టేషన్ నందు SWEEPING ·క్లీనింగ్ నిర్వహణ డ్రైనేజీ క్లీనింగ్ మరియు మొక్కలకు నీరు పోయుట త్రాగునీరు ఏర్పాటు చేయుట మొదలగు పనులకు మనుషులను ఉపయోగించి శుభ్రం చేయవలెను | అన్ స్కిల్డ్ 1 | 2+1 | 5000 | 15045 | 15070 |
| 12 | అవనిగడ్డ | **SWEEPING & SANITATION OF TOILETS AT KODURU BUS STATION:**<br>అవనిగడ్డ డిపో పరిధిలోగల కోడూరు బస్ స్టేషన్ పరిసరాలు ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం తుడుచుట, శుభ్రపరచుట, సానిటరీ మెయింటెనెన్స్ మొక్కలకు నీరు పోయుట మరియు మరుగుదొడ్ల నిర్వహణ కొరకు | E.1 | 2+1 | ఇరువైపులా ఏ విధమైన ధన చెల్లింపులు లేని ప్రాతిపదిక మీద కానీ లేదా సంస్థ పారితోషకం చెల్లించే ప్రాతిపదికను ఎవరూ తక్కువ పైకం కోట్ చేసిన వారికి ఆశక్తి గల వ్యక్తుల నుండి టెండర్లు కోరడమైనది. | | |
| 13 | అవనిగడ్డ | **SWEEPING & SANITATION OF TOILETS AT KUCHIPUDI BUS STATION:**<br>అవనిగడ్డ డిపో పరిధిలోగల కూచిపూడి బస్ స్టేషన్ పరిసరాలు ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం తుడుచుట, శుభ్రపరచుట, సానిటరీ మెయింటెనెన్స్ మొక్కలకు నీరు పోయుట మరియు మరుగుదొడ్ల నిర్వహణ కొరకు | E.1 | 2+1 | ఇరువైపులా ఏ విధమైన ధన చెల్లింపులు లేని ప్రాతిపదిక మీద కానీ లేదా సంస్థ పారితోషకం చెల్లించే ప్రాతిపదికను ఎవరూ తక్కువ పైకం కోట్ చేసిన వారికి ఆశక్తి గల వ్యక్తుల నుండి టెండర్లు కోరడమైనది. | | |
| 14 | అవనిగడ్డ | **SWEEPING & SANITATION OF TOILETS AT NAGAYALANKA BUS STATION:**<br>అవనిగడ్డ డిపో పరిధిలోగల నాగాయలంక బస్ స్టేషన్ ల పరిసరాలు ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం తుడుచుట, శుభ్రపరచుట, సానిటరీ మెయింటెనెన్స్ మొక్కలకు నీరు పోయుట మరియు మరుగుదొడ్ల నిర్వహణ కొరకు | E.1 | 2+1 | ఇరువైపులా ఏ విధమైన ధన చెల్లింపులు లేని ప్రాతిపదిక మీద కానీ లేదా సంస్థ పారితోషకం చెల్లించే ప్రాతిపదికను ఎవరూ తక్కువ పైకం కోట్ చేసిన వారికి ఆశక్తి గల వ్యక్తుల నుండి టెండర్లు కోరడమైనది. | | |

1) పి ఎఫ్ ఈ ఎస్ ఐ మరియు లేబర్ లైసెన్స్ కలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును అన్ని అంశాలు ఒకటిగా ఉన్నప్పటికీ నెలవారి ప్రతిఫలం యొక్క అతితక్కువ కనీసం మొత్తాన్ని ఒకరు కంటే ఎక్కువమంది టెండర్ దారులు కోడ్ చేసిన సందర్భంలో లాటరీ ప్రాతిపదికన కాంటాక్ట్ కేటాయింప పడుతుంది

2)పైన తెలియజేయబడిన అన్ని కాంట్రాక్టు పనులకు 7% ప్రాఫిట్ మార్జిన్ మాత్రమే అనుమతించబడును

3).కాంట్రాక్టు పొందిన టెండర్ దారుడు G.S.T.కోడ్ కలిగి ఉన్నచో ప్రతినెలా కాంట్రాక్టు విలువ మొత్తమునకు G.S.T. కట్టవలెను అదనముగా కట్టిన G.S.T. విలువను తిరిగి పొందగోరిన యెడల సదరు G.S.T. నకలు నెలవారి క్లెయిమ్ తో జత పరచవలెను మరియు కాంట్రాక్టు విలువపై G.ST(C.G.ST-1%, S.G.S.T-1%), T.D.S. 2% మినహాయింపబడును

4).టెండరుదారులు నిర్దేశించిన మొత్తానికన్నా తక్కువ గాని ఎక్కువ గాని కోట్ చేయరాదు. అట్లు కోట్ చేసినట్లయితే అట్టి టెండర్లు తిరస్కరించ బడును మరియు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించబడదు.

5).టెండరు షెడ్యూలులో తెలుపబడిన కాంట్రాక్టు పనుల కొరకు ప్రతిపనికి టెండరు దరఖాస్తులు విడి విడి గా దాఖలు చేయవలెను.

6).టెండర్ ఫారం ఎవరి కొరకు తీసుకున్నారో వారి పేరు మీద టెండర్ మాత్రమే వేయవలెను

7). ఒక వ్యక్తి పేరు మీద ఒక టెండరు మాత్రమే దాఖలు చేయవలెను. అదే వ్యక్తి వివిధ ఏజెన్సీ / సొసైటి / సంస్థలలో వివిధ హోదాలలో ఆ సంస్థల పేర్లు మీద టెండర్లు దాఖలు చేసినచో ఆ టెండరు ఫారం తిరస్కరించబడును. మరియు ధరావత్తు సొమ్ము జప్తు చేయబడును

8)ఏ క్షణము నందైన ఏ కారణం తెలుపకయే టెండర్ రద్దు చేయుటకు లేదా తిరస్కరించుటకు టెండర్ కమిటీకి అధికారం కలదు.

9).టెండర్ పొందిన వారి యొక్క ఈ ఎండి రుసుము సెక్యూరిటీ డిపాజిట్ గా మార్చబడును

10).ధరావత్తు సొమ్ము ఏదైనా జాతీయ బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అకౌంట్స్ ఆఫీసర్, ఏపీ పి టి డి, కృష్ణాజిల్లా, మచిలీపట్నం వారి పేరు మీద పొంది టెండర్ ఫారముతో జత చేయవలెను.

11)ఒక్కొక్క కాంట్రాక్టు పనికి విడివిడిగా టెండరు ఫారమును సమర్పించవలెను. అర్హతలు, నిబంధనలు టెండరు ఫారము తో జతపరచబడినవి.

12)టెండరుదారుడు టెండరు దాఖలు చేయు సమయమున టెండరు యొక్క కవరు మీద తాను టెండరు వేయదలచిన కాంట్రాక్టు పని పేరు, బస్ స్టేషన్ గురించి స్పష్టంగా వ్రాయాలి.

13)టెండర్లు ఆర్టీసీ ప్రధాన కార్యాలయము నుండి జారీ చేయబడిన మరియు అమలులో ఉన్న ఆదేశములను అనుసరించి టెండరు దారులు / వారి అధీకృత వ్యక్తులతో జరుపు చర్చలకు లోబడి ఎంపిక చేయబడును.

14)పైన తెలిపిన పనుల వివరములు / ప్రదేశములు, తదితర సమాచారము కొరకు టెండరు ఫారములను వేయకముందే సంబంధిత డిపో మేనేజర్ గారి ఆఫీసు నందు సంప్రదించగలరు.

15)ప్రస్తుతము నడుస్తున్న కాంట్రాక్టు కాలపరిమితి పూర్తి ఐన తరువాతనే క్రొత్త కాంట్రాక్ట్ అలాట్ చేయబడును.

16)కనీస వేతనం+PROFIT MARGIN కన్నా తక్కువ కోట్ చేసిన దరఖాస్తును తిరస్కరించబడును మరియు ధరావత్తు సొమ్మును సంస్థ ఖాతాకు జమ చేయబడును.

17)కనీస వేతనం+PROFIT MARGIN కన్నా ఎక్కువ కోట్ చేసిన దరఖాస్తును తిరస్కరించబడును.

18)శ్రామిక్స్ కొరకు ఏదేని ఐ.టి.ఐ. అర్హత కల్గిన వారిని మాత్రమే నియమించాలి మరియు మెకానిక్ కొరకు డీజిల్ మెకానిక్ ఐ.టి.ఐ. అర్హత కల్గిన వారిని మాత్రమే నియమించాలి. ఆర్.టి.సి. యందు అప్రెంటిషిప్ చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

19)టాయిలెట్ కాంట్రాక్టు చేయుటకు రిజిస్టర్ కాబడిన సామాజిక సేవా సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, లాభపేక్ష లేని సేవా సంస్థలు, సఫాయి కర్మచారి సంఘాలు, ప్రైవేటు మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లు అర్హులు.

20)టెండరు ఫారములను సంబంధిత డిపో మేనేజర్ వారి కార్యాలయం నుండి ఆఫీసు పని దినములలో కొనుగోలు చేయవచ్చును టెండర్ ఫారం ధర దిగువ విధముగా ఉన్నది·

A) మచిలీపట్నం డిస్ట్రిక్ హెడ్ క్వార్టర్స్ ఏ క్లాస బస్ స్టేషన్కు రూ.1180/-

B) బి క్లాస బస్ స్టేషన్ కు రూ. 885/-

C) సి క్లాస బస్ స్టేషన్ కు రూ. 295/-

21).టెండర్ ఫారంల అమ్మకాల తేదీ 23.04.2025 నుండి 07.05.2025 వరకు అన్ని సంబంధిత డిపో మేనేజర్ వారి కార్యాలయం నుండి పని దినములలో (ఉదయం 10.30 గం!! ల నుండి సాయంత్రం 05.00 గం!! ల వరకు పొందవచ్చును.

22) పూర్తిచేసిన టెండర్ ఫారములను డిస్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, ఏపీఎస్ఆర్టీసీ, మచిలీపట్నం వారి ఆఫీసు నందు ది 08.05.2025 ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు టెండర్ బాక్స్ నందు వేయవలెను.

23).అదే రోజు మధ్యాహ్నం 03.00 గంటలకు టెండర్లు వేసిన వారి సమక్షంలో గాని వారు ఆథరైజ్డ్ గా పంపిన ప్రతినిధుల సమక్షంలో గాని టెండర్ బాక్స్ తెరవబడును.

24) టెండర్ పొందిన ప్రతి కాంట్రాక్టర్ తప్పనిసరిగా తన యొక్క టెండర్లలో నిర్దేశించిన ప్రతి ఒక్క వర్కర్ కు 10 లక్షలకు తగ్గకుండా ప్రమాద బీమా పాలసీ చేయించి అగ్రిమెంట్తో కలిపి తప్పనిసరిగా సమర్పించాలి

25)నియమించబడిన పని వాళ్ళ సంఖ్య తగ్గవచ్చును లేదా పెరగ వచ్చును.

26)నిర్ణయించిన పనులకు సంబంధించిన విధులు- నిబంధనలు టెండర్ ఫారంతో పాటు ఇవ్వబడును.

A. Venkateswarlu

జిల్లా ప్రజా రవాణా అధికారి

కృష్ణాజిల్లా మచిలీపట్నం